www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | గురువారం | 17 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

## ఆ భవనాల కూల్చివేత అధికారం హైడ్రాకు లభించింది

## - హైడ్రా కమిషనర్ రంగనాథ్



- అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు ఇస్తుందని వెల్లడి
- జీహెచ్ఎంసీ చట్టసవరణతో హైడ్రాకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చాయన్న రంగనాథ్
- ప్రభుత్వ ఉత్తర్వులతో హైడ్రా మరింత బలపడిందన్న కమిషనర్

హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రంగనాథ్ మాట్లాడుతూ... నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి ఇకపై హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీ చట్టసవరణతో హైడ్రాకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు ఇస్తుందని వెల్లడించారు. కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీల్లో పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందన్నారు.

## హైడ్రాపై పురపాలక శాఖ కీలక ఉత్తర్వులు

- జీహెచ్ఎంసీ చట్టంలోని విశేషాధికారాలను కల్పిస్తూ ఉత్తర్వులు
- ఈటీవలే హైడ్రాపై ఆర్డినెన్స్ తెచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- అంతకుముందు, హైడ్రా ఏర్పాటుకు హైకోర్టు క్లీన్ చిట్




హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : హైడ్రాపై పురపాలక శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలోని విశేషాధికారాలను హైడ్రాకు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఇప్పుడు పురపాలక శాఖ విశేషాధికారాలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హైడ్రా ఏర్పాటుకు హైకోర్టు క్లీన్ చిట్ హైడ్రాకు హైకోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతలపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతలను ఆపివేయాలని హైకోర్టుకు వెళ్లగా... న్యాయస్థానం క్లీన్ చిట్ ఇచ్చింది. హైడ్రా ఏర్పాటును తప్పుపట్టలేమని హైకోర్టు వెల్లడించింది. దీనిని ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా నిజాం కాలంనాటి రెవెన్యూ చట్టాన్ని ప్రస్తావించింది.

**ఈ ఏడాది నుంచే..**

## పంటబీమా త్వరలో రైతు బంధూ అందిస్తాం



- ఇది రైతు అనుకూల ప్రభుత్వం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
  రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి
- దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ

నల్లగొండ బ్యూరో,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : రైతుబంధు త్వరలో ఎకరానికి రూ.7500 చొప్పు న అందించబోతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఎస్ ఎల్బీసీ ప్రాంగణంలోని బత్తాయి మార్కెట్లో ధా న్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లా డుతూ ఈ నెలాఖరు వరకు 2లక్షల లోపు రైతు లందరికీ రుణమాఫీ ప్రక్రియ పూర్తవుతుందని, వచ్చే నెల నుంచి 2లక్షల పైగా ఉన్న వారికి రుణమాఫీ ప్రక్రియ అమలవుతుందన్నారు. వరి, పత్తి రైతులకు ఇబ్బంది కల్గకుండా మద్దతు ధర మేరకు కొనుగోలు జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. తేమ పేరుతో రైతు లను అధికారులు ఇబ్బందులు పెట్టవద్దని, రైతులు కూడా తేమ శాతం మేరకు ధాన్యం, పత్తి దిగుబడులు ఉండేలా చూసుకుని మార్కెట్ కు తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వమని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభు త్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్బీసీ బత్తా యి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రా లకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొను గోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ వద్ద బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లా లోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుం దని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రా లు ప్రారంభించామన్నారు.

## అప్పులు, ఖర్చుల లెక్కలపై కేటీఆర్‌కు భట్టివిక్రమార్క సమాధానం

- రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసి ఈ ప్రభుత్వం ఏం చేసిందని కేటీఆర్ ప్రశ్న
- అప్పులు, ఖర్చుల లెక్కలపై ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం కార్యాలయం
- డిసెంబర్ నుంచి రూ.56 వేల కోట్ల పాత అప్పులు, వడ్డీలు చెల్లించామని వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) :తమ ప్రభుత్వం వచ్చిన ఈ పది నెలల కాలంలో రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలను చెల్లించామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఇదే కాలంలో రూ.49 వేల కోట్ల రుణాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉపముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబర్ 15 వరకు అప్పులు, ఆదాయం, ఖర్చుల వివరాలను అందులో పేర్కొంది. అక్టోబర్ 15 వరకు ప్రభుత్వం తీసుకున్న రుణాల మొత్తం రూ.49,618 కోట్లుగా ఉందని తెలిపింది. పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. వివిధ పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొంది.రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ప్రశ్నించారు. దీనికి భట్టివిక్రమార్క తన కార్యాలయం ద్వారా పైవిధంగా సమాధానం ఇచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే - హరీశ్ రావు

- ఉన్న పథకాలను బంద్ పెట్టడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని విమర్శ
- అభివృద్ధి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపాటు
- ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్న హరీశ్ రావు



హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు...ఉన్న పథకాలు నిలిపివేయడమేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

మిగతా 2 లో..

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి ఇస్తామని బడ్జెట్‌లో చెప్పిన ప్రభుత్వం... ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఒక్కటి కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. రూ.15 వేలు రైతుబంధు ఇస్తానని చెప్పి గుండుసున్నా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కంటే మంచి కిట్ ఇస్తానని చెప్పి పేద గర్భిణీలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఆగస్ట్‌లోనే వేయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చినా వేయలేదని మండిపడ్డారు. చేప పిల్లలకు బడ్జెట్ కూడా కేవలం రూ.16 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముఖ్య నేతల కోసం ఓఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మార్చారని హరీశ్ రావు ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమంది నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. దక్షిణ భాగాన్ని కేంద్రం నిర్మించాలని, కానీ కావాలనే రాష్ట్ర ప్రభుత్వం తాము నిర్మిస్తామని చెబుతోందన్నారు.

# మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు మృతి



మెదక్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాహనదారుల నిర్లక్ష్యం, ఓవర్‌టెక్, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎందరో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణలోని మెదక్ జిల్లా, శివంపేట మండలం రత్నాపూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొట్టి వాగులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులు రత్నాపూర్ తండా, పాము బండ తండా, తాళ్లపల్లి తండాకు చెందిన వారిగా గుర్తింపు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కారులో మొత్తం 8 మంది ఉండగా, అందులో 7 గురు మృతి చెందగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.మృతుల వివరాలు :ప్రమాదంలో మృతి చెందిన వారు శాంతి (38) అమ్ము (12) సీతారాం తండా( 3), అనిత (35), హిందూ (13), శ్రావణి (12), తలపల్లి తండా, శివరాం (56), దుర్గి (45)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం ఆస్పత్రికి తరలించారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందా? రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ..




మహారాష్ట్ర,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : వచ్చే నెలలో జరుగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేయడంపై బీఆర్ఎస్ పార్టీ మౌనం పాటిస్తుంది. జాతీయస్థాయిలో ఎదగడం కోసమే పేరు మార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ, సొంత రాష్ట్రంలో అధికారం కొల్పోపోవడంతో అంతర్ రాష్ట్ర రాజకీయాలకు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తుంది. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా పార్టీగా పేరు మారింది. ఆ తర్వాత జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిస్సా, బీహార్ రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆయన మహారాష్ట్రపై ఎక్కువ దృష్టి పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయం కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ మహారాష్ట్రలో 4 భారీ బహిరంగ సభలు నిర్వహించింది. మహారాష్ట్రలో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోయిన కానీ ప్రధాన పార్టీలకు ఎంతో కొంత పోటి ఇస్తుందని అంతా భావించారు. అప్పట్లో మహారాష్ట్ర నుంచి కొంతమందికి రాష్ట్ర ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియో ఉన్న బాధ్యతలు కూడా అప్పజెప్పారు. అదిలాబాద్ నిజామాబాద్ ఎమ్మెల్యేలకు నాందేడ్‌తో పాటు తెలంగాణకు ఆనుకొని ఉన్న మహారాష్ట్ర ప్రాంతాలకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఇక అన్ని సిద్ధం చేసుకున్నా తర్వాత ఎన్నికల రంగంలోకి దూకడమే ఆలస్యం అనుకున్న సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ దెబ్బతినడంతో కేసిఆర్ వ్యూహాలు తలకిందులయ్యాయి. అప్పటి నుంచి ఆయా రాష్ట్రాల్లో ఉన్న శాఖల బాధ్యులు, నాయకులు ఒక్కొక్కరిగా రాజీనామా చేయడం మొదలుపెట్టారు. పార్టీ కార్యాలయాలకు కూడా రావడం లేదు. కేసీఆర్ కూడా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాలపై దృష్టిపెట్టడం తాత్కాలికంగా ఆపివేసినట్లు చర్చ జరుగుతుంది.తాజాగా మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అందరి దృష్టి మళ్లీ బీఆర్ఎస్‌పై పడింది. గతంలో హడావుడి చేసిన పార్టీ ఇప్పుడు ఎవరికైనా మద్దతిస్తుందా%ా% లేక తెలంగాణ బోర్డర్‌లో ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందా%ా% అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ వైపు నుంచి మాత్రం ఎలాంటి సమాధానం రావడం లేదు. పూర్తిగా తెలంగాణపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీచేస్తుందా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీలంగా రాణించాలని అనుకున్నా బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతానికి బ్రేక్ పడ్డట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం

- చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా కళ్లకు గంతల తొలగింపు
- చేతిలో ఖడ్గం స్థానంలో రాజ్యాంగం



హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశా న్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలో చేర్చారు. న్యాయదేవత మరో చేతిలా కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయ దేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. 'న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది. కత్తి హింసకు ప్రతీకగా కనిపిస్తోంది. కానీ న్యాయస్థానాలు రాజ్యాంగ చట్టాల మేరకు న్యాయాన్ని అందజేస్తాయి' అని అన్నారు.




# కాన్వాయ్‌ని విడిచి..వాగు దాటిన మంత్రి సీతక్క



హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కొమురంభీం జిల్లాలో పర్యటిస్తున్న ఆదిలాబాద్ ఇంఛార్జ్ మంత్రి సీతక్క ఆసిఫాబాద్ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండి గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి బయలుదేరారు. అయితే గుండి గ్రామ సమీపంలోని వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మంత్రి కాన్వాయ్ వాగును దాటడం అసాధ్యంగా మారింది. దీంతో గమ్యస్థానానికి చేరుకునేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వదిలేసి ఎలాంటి రక్షణ లేని అటవీశాఖ జీపును ఎక్కారు. అటవిశాఖ జీపు సహకారంతో ఉధృతంగా ప్రవహిస్తున్న గుండి వాగును దాటి గమ్యస్థానం చేరుకున్నారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, డీఈవో, తదితరులు ఉన్నారు.కొమురంభీం ఆసిపాబాద్ జిల్లా కేంద్రానికి ఐదు కిలో మీటర్ల దూరంలోనే ఉన్నా.. 16 ఏళ్లుగా గుండి వాగు పై బ్రిడ్జ్ నిర్మాణం జరగడం లేదు. వర్షకాలం వచ్చిదంటే చాలు మూడు నెలలు నరకం చూడక తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుండి వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని గుండి వాసులు కోరారు. మంత్రి సీతక్క కూడా స్పందించి బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా




పుల్కల్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహా అన్నారు బుధవారం నాడు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఇరిగేషన్. మైనింగ్ శాఖలకు చెందిన సర్వే నంబర్417 లో 33 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అట్టి భూమిలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంతర్జాతీయ స్థాయిలోనే ప్రథమంగా ఇక్కడ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను రూ.125 కోట్లతో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆయన ప్రత్యేకంగా హాజరై భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు విద్యా వైద్యం కోసం తమ మండల ప్రజలు దూర ప్రాంతాలకు వె ళ్లకుండా స్వంత మండలంలోనే విద్య వైద్యాన్ని ఇక్కడే పొందే విధంగా తమకు ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు అంతేకాకుండా ఇట్టి పాఠశాల భవనం వెంటనే ప్రారంభించి రెండు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి ఇక్కడి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని వారు అన్నారు అంతేకాకుండా అతి త్వరలో సింగూరు ఎడమ కాలువకు సీసీ నిర్మాణం కోసం రూ .165 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అట్టి పనులను పది రోజుల్లో శంకుస్థాపన చేస్తామన్నారు కావున పుల్కల్ మండలాన్ని అభివృద్ధిలో ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జోగిపేట ఆర్డిఓ పాండు పుల్కల్ తాసిల్దార్ కృష్ణ ఆర్ అండ్ బి డీఈఈ రవీందర్ రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి దుర్గారెడ్డి నత్తి దశరథ్ పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి. లక్ష్మారెడ్డి. అంజయ్య గోవర్ధన్ బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్






సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ మధ్యకాలంలో వాహనాలు పెరగడం ప్రతిరోజు ట్రాఫిక్ కష్టాలతో నిత్యం సంగారెడ్డి పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని..ఈ ట్రాఫిక్ సమస్యపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సి.హెచ్ రూపేష్ ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి.సంగారెడ్డి పట్టణ ప్రజల ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చి సమీపంలో సొసైటీ ఫర్ సంగారెడ్డి గ్లాన్ ఫార్మా కంపెనీ సహకారంతో కొనుగోలు చేసిన ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ ద్విచక్ర వాహనాలను తెలంగాణ రాష్ట్ర వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ ద్విచక్ర వాహనాలు అందించిన ఫార్మా కంపెనీ వారికి అభినందనలు తెలిపారు.అలాగే సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి మీలాంటి కంపెనీలు చాలా అవసరం ఉందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహె.చ్ రూపేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చాలా కంపెనీలు ఉన్నాయి అని..ముఖ్యంగా సంగారెడ్డి పట్టణం తెలంగాణ రాష్ట్ర రాజదాని దగ్గరగా ఉండటం వలన వాహనాల తాకిడి ఎక్కువగా పెరగడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని.హైదరాబాద్ మరియు సైబరాబాద్ వంటి నగరాలలో అధ్యయనం చేసి సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు ప్రత్యేక ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,సంగారెడ్డి జిల్లా ఎస్పీ సి.హెచ్ రూపేష్,ఫార్మా కంపెనీ యాజమాన్యం మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం అర్హులైన 56 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు కార్యక్రమంలో తహసిల్దార్ గంగాభవాని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, నాయకులు ఎం నరేందర్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, మండలి తులసీదాస్, ఆకుల ఆంజనేయులు, సురభి కుమార్ గౌడ్, షేక్ హుస్సేన్, గోకర్ జయశంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, లింగయ్యగారి నరేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, తుడుము శ్రీనివాస్, పడమటి లక్ష్మారెడ్డి, మేకల యాదగిరి, రవీందర్ రెడ్డి, రాము, సాయి చందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేత




సదాశివపేట,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : గొల్లగూడెం మరియు సదాశివపేట బైపాస్ జంక్షన్ వద్ద ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లెటర్ ప్యాడ్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు శివరాజ్ పాటిల్ ,సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,సదాశివపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ బుధవారం అందజేశారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సదాశివపేట పురపాలక సంఘం గౌరవ కౌన్సిల్ వారి ముందు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు... అట్టి స్థలాన్ని సదాశివపేట మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పరిశీలించారు.

---

# ఇందిరమ్మ ఇండ్లు పారాదర్శకంగా నిర్వహించాలి



సదాశివపేట,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున బుధవారం నాడు ఎంపీడీవో కు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గవర్నమెంట్ జీవో ప్రకారమే గ్రామ ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా అన్ని వర్గాలను కలుపుకొని, లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా అందరినీ కలుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సుధాకర్, దశరథ్, అశోక్,నరేష్ గౌడ్, రాములు, పాండు నాయక్, విట్టల్ రెడ్డి, సురేరెడ్డి, చోటుమియా తదితర నాయకులు పాల్గొన్నారు.

---

# నేడు గుమ్మడిదల జిన్నారం మండలాల్లో విద్యుత్ అంతరాయం



గుమ్మడిదల,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండలంలోని 132/33 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 03:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ఏడిఈ దుర్గాప్రసాద్ విద్యుత్ కార్యాలయంలో తెలిపారు. వినియోగదారులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయనికి సహకరించాలని కోరారు బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

---

# ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

- రంగంపేట పీఠాధిపతులు మాధవానంద స్వామి
- కాసాలలో వైభవంగా దుర్గమ్మ, ఊరడమ్మ విగ్రహాల ప్రతిష్ట







హత్నూర,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి ఊరడమ్మ అమ్మవార్ల ప్రతిష్ట మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. రంగంపేట పీఠాధిపతులు మాధవానంద స్వామి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. నేను అనే భావన వీడితేనే విజయం సిద్ధిస్తుందన్నారు. దుర్గామాత ఆలయ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పూజారి హరిప్రసాద్, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో చివరి రోజు ఏకాదశర్క యోగ శుభ ముహూర్తమున యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హెూమాలు,దృగ్బలి, పూర్ణాహుతి,మహదాశీర్వాచనం, తీర్థ ప్రసాద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించిన వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు యువతి యువకులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**
**- సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాసభల లోగో విడుదల**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : అక్టోబర్ 19 20 తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జరిగే సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడో మహాసభల ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. నిన్న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్లో సిపిఎం నాయకులతో కలిసి మహాసభల లోగోను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కార్మికులు, రైతులు, పేదలు, కూలీలు మహిళలు దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన సిపిఎం పోరాటం చేస్తుందని అన్నారు. జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న పార్టీ గా సిపిఎం ఉందని అన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యలు పరిష్కారం చేయడంలో రైతాంగం తరుపున నిలబడి పోరాటం చేసిందని అన్నారు. దళితులు, మహిళలు,ఇతర వర్గాల సమస్యల పైన సిపిఎం పోరాటం చేసిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న సిపిఎం మహాసభలను జయప్రదం చేయడం కోసం జిల్లా ప్రజానికం సహకరించాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే జిల్లా మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రతినిధులు హాజరుకానున్నారని అన్నారు. మహాసభలు జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య ఏ మాణిక్యం జి సాయిలు జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి నాయకులు కృష్ణ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## వేగవంతంగా పూర్తయిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ





రాయికోడ్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : రాయికోడ్ మండల వ్యాప్తంగా ఈ బుధవారం నాడు ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను రాయికోడ్ ఎంఆర్సి లో మండల ఏంఈఓ అంజయ్య అందించి ఉదయం అభ్యర్థులు వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరాలని ఆదేశించారు. రాయికొడ్ మండల వ్యాప్తంగా కొత్త ఉపాధ్యాయులు 33 మంది హాజరయ్యారు.ఇకపై మండలోని పాఠశాలలు కొత్త కళను సంతరించుకొనున్నాయి .ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరినట్లయిందని ఎంఈఓ అన్నారు. ఏంఈఓ అంజయ్య మాట్లాడుతూ రాయికోడ్ మండలానికి నూతనంగా ఉపాధ్యాయులు రావడంతో మండలంలోని పాఠశాలకు కొత్త కళ వచ్చిందని కొన్నీ ఏళ్లుగా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండేది కానీ ఇప్పుడు కొత్తగా వీరు చేరడంతో ఆ కొరత తీరిందని అన్నారు. అదే విధంగా విద్యార్థులను మంచి బాటలో నడిచే విధంగా తీర్చి దిద్దాలి అన్నారు.ఎందుకంటే గురువే విద్యార్థులకు మొదటి దైవం అని.విద్యార్థులకు అన్ని రంగాలలో ముందుండేలా నడవడిక నేర్పేది మీరే అని విద్యార్థులకు చదువుతో పాటు ఆట,పాటలలో ముందుడేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి మంచి ప్రయోజకుడు అయ్యేలా తీర్చిదిద్దాలి అన్నారు.

---

# సదాశివపేటలో వినాయకుడి విగ్రహం ధ్వంసం

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక సిఐ,నాయకులు**

సదాశివపేట,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలో ప్రభు మందిర్ సమీపంలో గల హనుమాన్ మందిరంలో వినాయక విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది.దైవ దర్శనార్థం వచ్చిన భక్తులు విగ్రహం ధ్వంసం అవ్వడాన్ని చూసి పోలీస్ వారికీ తెలియచేయడం జరిగింది.ఈ సంఘటన ద్వారా మందిర సమీపంలో అలజడి నెలకొంది.స్థానిక సి ఐ మరియు వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించండం జరిగింది. ప్రజలు, నాయకులు కలిసి ఈ దుర్మార్గమైన చర్య పై సిఐ కి పిర్యాదు ఇవ్వడం మరియు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.





సదాశివపేట ప్రభు మందిరం వద్ద హనుమాన్ టెంపుల్ లో గుర్తు తెలియని దుండగులు గణపతి విగ్రహం ధ్వంసం ఘటనపై జిల్లా ఎస్పీకి బిజెపి నాయకులు మరియు పట్టణవాసులు ఎర్ర వీరేందర్ గౌడ్ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది

# మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వాసర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన.**
**- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మణానికి 25 ఎకరాలు స్థలం ఇచ్చిన మారో చోట స్థలం కేటాయించాలి.**
**- హైవేలపై ప్రతి 30 కిలోమీటర్ల ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు.**
**- హైవేలపై తరచూ ప్రమాదాలు జరిగి స్థలాల గుర్తింపు.**
**- అందుబాటులో అంబులెన్స్ లు ఏర్పాటు**







సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని వాసర్ గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి మాట్లాడుతూ వాసర్ గ్రామంలో యంగ్ ఇండియా లో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి 25 ఎకరాలు భూమిని ఇచ్చిన గిరిజన రైతులకు, మరోచోట 25 ఎకరాల భూమిని ఇచ్చి ఆదుకోవాలని మంత్రి ని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. నారాయణఖేడ్ ప్రాంతం గిరిజన జనాభా అధికంగా ఉన్న ప్రాంతం అన్నారు. గిరిజనులు సంవత్సరంలో ఆరు నెలలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తారని అలాంటి వలసల నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. గిరిజనులకు విద్యాపరంగా వైద్యపరంగా ఉపాధి పరంగా మెరుగైన అవకాశాలు కల్పించడం కోసం మారుమూల ప్రాంతాలలో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు మెరుగుపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత బాలికలు వైద్య సేవల పట్ల అవగాహన పొంది తమ గ్రామంలో వైద్య సేవలు మెరుగు కోసం కృషి చేస్తారన్నారు. వాసర్ గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి 25 ఎకరాలు భూమిని ఇచ్చిన గిరిజన రైతులకు, మరోచోట 25 ఎకరాల భూమిని సర్వే జరిపి కేటాయించాలని రెవెన్యూ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. మండల కేంద్రమైన నిజాంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా సంగారెడ్డి –అకోలా నాందేడ్ జాతీయ రహదారిపై ప్రతి 30 కిలోమీటర్ల ఒక దగ్గర ట్రామా సెంటర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు ఒకవేళ ప్రమాదాలు జరిగిన ప్రాణనష్టం జరగకుండా హైవేపై అంబులెన్స్ లో ఏర్పాటు ట్రామా సెంటర్ల ఏర్పాటు, సరి అయిన వైద్య సిబ్బంది ని నియమించడం ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడంతో పాటు అని నియోజకవర్గాలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సౌకర్యాలు మెరుగు కోసం ప్రతి ఆరు నెలలకు ఓసారి గ్రామాలలో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలో ఈ పథకాన్ని ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య విషయాలకు సంబంధించిన ప్రొఫైల్ వైద్య ఆరోగ్యశాఖ వద్ద ఉండేలా ప్రతి ఒక్కరికి ఆరోగ్య కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్టి శెట్కార్, టీ జి ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా చౌటుకూరు మండలం శివంపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నాల కు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం ను కొనుగోలు, సత్వర చెల్లింపులు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 10 వేల మెట్రిక్ టన్నుల సన్నాలు వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్, షెట్కర్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

# బైక్ మెకానిక్ లో ఉచిత శిక్షణ

సంగారెడ్డి,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పురుషులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా బైక్ మెకానిక్లో ఉచిత శిక్షణ కల్పించనున్నట్లు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి కల్పన శిక్షణా కేంద్రం డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగినవారు సర్టిఫికెట్లతో పట్టణంలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రంలో హాజరు కావాల న్నారు. ఈనెల 21 నుంచి నెల రోజులపాటు శిక్షణ ఉంటుం దని.. వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం మెకానిక్ కిట్టు అందజేస్తారు. మెదక్, సంగారెడ్డి జిల్లా యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9704446956, 9490129839 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# రేకుల షెడ్లు రోడ్లు నామ మాత్రం కూల్చివేతలు కాదు – విల్లాలను కూల్చాలి





రిదిరా వెంచర్‌కు సహకరిస్తున్న అధికారులు



- డి టి సి పి, రేరా పర్మిషన్ లేకుండా నిర్మాణాలు ఎలా నిర్మించారు. - అధికారుల చేతి వాటం తో నిర్మాణాలు జరిగాయి.

- రైతుల నక్ష బాటలో విల్లాల నిర్మాణం - అసైన్డ్ భూమిలో వెంచర్ రోడ్ లను తొలగించాలి. - సిపిఎం మండల కమిటీ డిమాండ్.

**కొండాపూర్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) :** కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో రిదిరా జెన్ వెంచర్ డిటిసిపి, రేరా పర్మిషన్ లేకుండా వెళ్లారు.నిర్మించడం సరైనది కాదని సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటించి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ..అక్రమంగా నిర్మిస్తున్నటువంటి విల్లాలను వెంటనే కూల్చివేయాలని, మాందాపూర్ రైతులు పొలాలకు వెళ్లేటువంటి నక్షబాటను కబ్జా చేసిన రిదీరా జెన్ వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనేక సందర్భాలలో సంబంధిత అధికారులకు విన్నవించిన ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. రిదిరా జెన్ వెంచర్ యాజమాన్యం దగ్గర ఆమ్యామ్యా లకు ఆశపడి అధికరులు సహకరిస్తున్నారని వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె రాజయ్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు.






Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com